



క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 25-4-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# స్కూటీలు..తులం బంగారం

# ఏమాయె?



## ప్రజలు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

## వరంగల్ పర్యటనలో కవిత విమర్శలు

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తు చేసారు. వరంగల్ జిల్లాలో ఆమె పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి

మిగతా 2లో



# ఎన్డీఏ కూటమిలో చేరేందుకు కెటిఆర్ తహతహ

## జనతా గ్యారేజీలో హీరో కొడుకే విలన్

## అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో



# హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాడ్స్

## పిల్ దాఖలు..వచ్చే వారానికి వాయిదా

# హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

## నిఘా హెచ్చరికలతో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం

మిగతా 2లో

# పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## సుబేదారి పిఎస్ కేసులో అరెస్ట్ చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది..



# హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాడ్స్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మెట్రో రైలు లో బెట్టింగ్ ప్రమోషన్ పై హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో రైల్లో బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై హైకోర్టులో పిల్ దాఖలైంది. అడ్వకేట్ నాగూర్ బాబు ఈ పిల్ దాఖలు చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు లిమి-టె-డ్ బోర్డ్ డైరెక్టర్స్ పై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని అందులో పేర్కొన్నారు. రోజుకి 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో ఐఏఎస్, ఐపీఎస్ లు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ గా ఎలా ప్రమోషన్ అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. హెచ్ఎంఆర్ఎల్ లేదా అనుబంధ సంస్థలు ఇల్లిగల్ బెట్టింగ్ అప్ ప్రమోట్ చేయడానికి ఎన్నికోట్ల ముడుపులు తీసుకొన్నారో ఈడీ దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు.. తెలంగాణ గేమింగ్ అమండమెంట్ యాక్ట్ 2017, అమల్లో ఉందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.. పిటిషన్‌పై విచారించి హైకోర్టు మెట్రో రైలు ఎండీకి నోటీ-సులు జారీ చేసింది.. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతి వాదులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

(మొదటి పేజీ తరువాయి)

ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. నిఘా హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా సెక్యూరిటీని అలర్ చేసింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీసు వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు-చేస్తున్నారు. భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా మిస్ వరల్డ్ పోటీ-లకు 140 దేశాల నుంచి కం-టె-స్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్ గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు-చేయనున్నారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేసిన సందర్భంగా డీజీపీ జితేందర్ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. హైదరాబాద్‌లో ఇప్పటికే -టె-ర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటర్ ఇం-టె-లిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్లు- తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనరేట్ పరిసర ప్రాంతాలను గురువారం (ఏప్రిల్ 24) రాత్రి నుంచే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీ సహా అనుమానిత ప్రాంతాల్లో పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు.

# స్కూటీలు..తులం బంగారం ఏమాయె?

బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు. అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలంగాణ తలపై కాళేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కుట్రలన్నిటిని పటాపంచలు చేయాలంటే ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. కేసిఆర్ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించే లాగా రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత ఉందని, ఎల్కతుర్తి సభలో ప్రత్యేక మహిళా గ్యాలరీలను ఏర్పాటు- చేస్తున్నమని, సభకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అవ్విడా తెలిపారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు నీ మోసం ఏంటో తెలిసిపోయిందని, 16 నెలల్లోనే మీరు ఏమి చేయలేరని తెలంగాణ ప్రజలకు తెలిపోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుల్లారా అవాకులు చెవాకులు పేలుస్తున్నారు. మా సభలో పల్లీలు, బఠానీలు అమ్ముకునే అంత మంది కూడా మీరు ఉండరు. అవాకులు, చివాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రూపాంతరం చెందడం అనేది సర్వసాధారణం.. టీ-ఆర్ఎస్ బీఆర్ఎస్ గా రూపాంతరం మాత్రమే చెందింది.. పార్టీ మారలేదని ఆవిడ మాట్లాడారు.

# పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

సుబేదారి పీఎస్‌లో నమోదైన కేసులో అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. సోమవారం వరకు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశించింది. దర్యాప్తు కొనసాగించొచ్చని, పోలీసులకు సహకరించాలని కౌశిక్ రెడ్డికి సూచించింది.. క్వారీ యజమాని మనోజ్‌ను 50లక్షలు ఇవ్వాలంటూ బెదిరించాడని కౌశిక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. మనోజ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు సుబేదారి పీఎస్‌లో కేసు నమోదైంది. కేసును కొట్టేయాలంటూ పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షయల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు.. 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఉన్నాయని న్యాయవాది కోర్టుకు తెలిపారు.. కమలాపూరం మండలం వంగపల్లిలో క్వారీ నిర్వహిస్తున్న మనోజ్.. 2023 అక్టోబర్25న 25లక్షల రూపాయలు కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించినట్లు- వాంగ్మూలం ఉంది కదా అని పీపీని హైకోర్టు ప్రశ్నించింది.. బెదిరించడంతో రూ. 25లక్షలను కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించాడని పీపీ స్పష్టం చేశారు. ఇప్పుడు రూ. 50లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు- పేర్కొన్నారు. 2023లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని పీపీని హైకోర్టు ప్రశ్నించింది. కౌశిక్ రెడ్డిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశిస్తూ 28వ తేదీకి విచారణ వాయిదా వేసింది.

## ఎన్‌డిఎ కూటమిలో చేరేందుకు కెటిఆర్ తహతహ

ఏపీ సీఎం చంద్రబాబుకి మాజీమంత్రి కేటీఆర్ వల వేస్తున్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడారు. కనీసం కేసీఆర్ కుటు-ంబం నుంచి కాకుండా వేరే వెలమనైనా బీఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు. అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీ-ఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు. 25 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకా.. టీ-ఆర్ఎస్ పార్టీకా అని నిలదీశారు. తెలంగాణలో టీ-ఆర్ఎస్ పార్టీ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టి రెండేళ్లు అయిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చెప్పారు. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్ అయ్యారని.. బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా అని సెటైర్లు గుప్పించారు.

# పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు
- యండి. షానూర్ బాబా డిమాండ్




**భువనగిరి టౌన్ క్రైమ్:** మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా: జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించి,వారి ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులర్పించారు.

**అనంతరం వారు మాట్లాడుతూ**

దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.

కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు చెన్నయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రతలో రాజీ వద్దు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దేశ భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా గట్టి చర్యలు తీసుకోవాలంటూ బడంగ్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాల్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ మండల తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలో రోహింగ్యా అక్రమ వలసదారులు దేశ భద్రతకు సవాల్ విసురుతున్నారని శరణార్థుల పేరుతో దేశంలోకి అక్రమంగా ప్రవేశించి బోగస్ ఆధార్, ఓటర్ కార్డులు ఏర్పాటు చేసుకొని భారత పౌరుల వేషాలు వేస్తున్నారని అంతేకాకుండా విరు స్థిరపడిన ప్రాంతాల్లో మతపరమైన శిబిరాలు, మదరసాలను అడ్డుపెట్టుకొని శంకించదగిన కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఇది కేవలం అక్రమ వలసల సమస్య కాదని దేశభద్రతకు ప్రజలకు ముప్పుగా మారుతుందని ఈ అక్రమ వలసదారుల వెనుక ఉన్న మాఫియా గుట్టు విప్పాలని దీనిపై రెవెన్యూ పోలీస్ శాఖలు జోక్యం చేసుకొని అక్రమంగా పుట్టించిన డాక్యుమెంట్లను రద్దు చేస్తూ రోహింగ్యా వలసదారులపై నిఘా పెంచాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, రేసు నరసింహ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంతడుపుల మహేందర్, బంగారు రాజ్ కుమార్, తిరుమలేష్, మల్లెల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీలో బస్తీ దవాఖాన పరిస్థితులపై అక్కెం రాఘు యాదవ్ పరిశీలన







**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** మైలర్ దేవ్ పల్లి డివిజన్‌కి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అక్కెం రాఘు యాదవ్ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గురువారం ఆయన ఆదర్శ కాలనీలో ఉన్న బస్తీ దవాఖానను సందర్శించారు. అక్కడి మౌలిక వసతుల కొరతను స్వయంగా పరిశీలించి, రోగులు మరియు స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. స్థానికులు చెప్పినట్టు బస్తి దవాఖానలో బాత్రూం వసతులు లేకపోవడం, మంచినీరు మరియు వాడుక నీటి సరఫరా అందుబాటులో లేకపోవడం, కిటికీల అద్దాలు పగిలిపోవడం వంటి సమస్యలు ఉన్నాయి తెలిపారు. ఈ విషయాలను గమనించిన వెంటనే రాఘు యాదవ్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని వారు అధికారులను కోరారు.ప్రభుత్వ సౌకర్యాలు ప్రజల ఆరోగ్యాన్ని గౌరవించేలా ఉండాలి అని రాఘు యాదవ్ అన్నారు. ప్రజల నుండి తమ స్పందన సానుకూలంగా ఉందని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యల పరిష్కారానికి కూడా తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైసి రెడ్డి, అరుణ్ ముదిరాజ్, సూరి, సులేమాన్ నగర్ కార్పొరేటర్ అభ్యర్థి ఏర్వ సరిత మహేష్ నేత తదితరులు పాల్గొన్నారు......

# ఉగ్రవాదుల చర్య దుర్మార్గం

**బీఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధికకార ప్రతినిధి కడిచర్ల సుధాకర్...**



**క్రైమ్ మిర్రర్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** జమ్ము కాశ్మీర్ లోని వహల్గంలో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు చేసినటువంటి దాడి దుర్మార్గమైనటువంటి చర్య అని నవాబ్ పేట్ మండల బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కడిచర్ల సుధాకర్అన్నారు.గురువారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఉగ్రవాదం అనే ముసుగులో అమాయకమైన కుటుంబాలను పొట్టన పెట్టుకున్నారని చెప్పారు.ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సర్జికల్ స్ట్రైక్ నిర్వహించి ఘటనకు కారణమైన ఉగ్రవాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేయాలని, ఉగ్రమూఖల దాడిలో మరణం పొందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని తెలిపారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి

**మద్దూర్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్):** మద్దూర్ మండల పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు ప్రథమ పుత్రిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి.ఈ వేడుకల సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు గ్రామ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అలాగే విద్యార్థునుల కోసం మరియు మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుటుంబ సభ్యులతోపాటు వివిధ గ్రామాల నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన టిఆర్ఎస్ నేతలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడిలో 25 మంది అమాయకులు ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు దేశ భద్రతకు భంగం కలిగించే ఇటువంటి అఘాయిత్యాలపై కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాల్రాజ్, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేష్, యాదగిరి, చారి, మోహన్, అర్జున్, జంగయ్య, సుదర్శన్ సుర్వీలత శేఖర్ గౌడ్, సింగం రాజు, సాలయ్య, సాయి హాథిరాం, పవన్, జగాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజితోత్సవ సభ చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రజితోత్సవ సభ ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరగనుంది. ఈ సభను పురస్కరించుకొని చలో వరంగల్ పోస్టర్ను పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభను ఘనంగా విజయవంతం చేయాలని, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్కల భూపాల్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాల్రాజ్, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేష్, యాదగిరి, చారి, మోహన్, అర్జున్, జంగయ్య, సుదర్శన్ సుర్విలత శేఖర్ గౌడ్, సింగం రాజు, సాలయ్య, సాయి హాథిరాం, పవన్, జంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల సంస్మరణ సభ జయప్రదం చేయాలి : బండ శ్రీశైలం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఈనెల 30 న గట్టుప్పల్ లో ఏస్ వి ఎల్ ఫంక్షన్ హాల్ లో జరిగే అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు.సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న మునుగోడు ప్రాంతం సిపిఎం నాయకులు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రజా ఉద్యమాలలో, అగ్రభాగాన ఉండి అమరులైనారని గుర్తు చేశారు. అమరవీరుల ఆశయాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని రైతులకు ప్రజలకు కార్మికులుకు పిలుపునిచ్చారు.. సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, జేరిపోతుల ధనంజయ గౌడ్, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, హనుమయ్య, నరసింహ, రాజయ్య, కాంతయ్య, కట్ట లింగస్వామి, గుడిపల్లి నరేష్ , యాట శ్రీకాంత్ పాల్గొన్నారు..

## అక్రమంగ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత: మద్దూర్ ఎస్సై విజయ్

**మద్దూర్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్):** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా లింగాల్ చెడు వాగు నుంచి ఈ రోజు తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను %చీశీ. ాూా 22ఔ%3861, ట్రాలీ నెంబర్ %ాూా 22 ఔ%3862 గల ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్కు తరలించి ట్రాక్టర్ యజమాని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి రఘు నాయక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



# బీఆర్ఎస్ 25 ఏళ్ల రజతోత్సవ మహాసభను విజయవంతం చేద్దాం - యూత్ నాయకుడు అక్కెం రాఘు యాదవ్ పిలుపు

**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఆత్మగౌరవానికి మూలస్తంభంగా నిలిచిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, ఈ నెల 27న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో రజతోత్సవ మహాసభ నిర్వహించనున్నారు. ఈ మహాసభను ఘనంగా విజయవంతం చేయాలని మైలర్ దేవ్పల్లి డివిజన్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రాఘు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఆదర్శ కాలనీలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పోషించిన పాత్ర చిరస్మరణీయమైనది. పార్టీ స్థాపకుడు కేసీఆర్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు చేసిన త్యాగాలను గుర్తు చేసుకునే ఈ సభ ప్రతి ఒక్కరికి గర్వకారణం కావాలి అన్నారు. ఈ సభలో ప్రతి కార్యకర్త, యువజన నాయకుడు తప్పకుండా పాల్గొనాలని, ఇది రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి మార్గనిర్దేశకంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సులేమాన్ నగర్



కార్పొరేటర్ అభ్యర్థి ఏర్వ సరిత మహేష్ నేత, మైసి రెడ్డి, అరుణ్ ముదిరాజ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం చారిత్రాత్మకం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

- వాగులు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం
- భూభారతి చట్టం సద్వినియోగం చేసుకోవాలి
- తహసిల్దార్ పై కలెక్టర్ మండిపాటు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్రతి రైతుకూ మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం అన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో నూతనంగా తీసుకొచ్చిన తెలంగాణ భూ భారతి చట్టంపై మునుగోడు మండల కేంద్రంలోని మణి గార్డెన్ లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యములో మండల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు..భూ భారతితో అనేక ప్రయోజనాలు ఉన్నాయి అని,ఈ చట్టం రైతులకు ఎంతో మేలు చేయనందున్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మునుగోడు ప్రాంతం ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని,వాగులే ఆధారం అని,వాగులు ,వాగు పరివాహక భూములు పూర్తిగా కబ్జాకు గురయినవని వాటిని రక్షించడానికి



వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం కలెక్టర్ ఇలా త్రిపాఠి కి విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ ప్రసంగిస్తున్న సమయంలో తహసిల్దార్ చరవాణితో మాట్లాడుతుండటం చూసి తహసిల్దార్ ధ్యాస ఇక్కడ లేనేలేదని మండిపడ్డారు..ఈ కార్యక్రమములో చండూరు ఆర్డీఓ శ్రీదేవి,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ తహసిల్దార్ యం నరేందర్,ఎంపిడిఓ శాంత కుమారి,డిప్యూటీ తాసిల్దార్ నరేష్, ఏఓ పద్మజ,రైతులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# చెరువుల సుందరీకరణలో రాజీ పడే ప్రసక్తే లేదు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి నియోజకవర్గం లోని 9 చెరువులను అభివృద్ధిపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే స్థానికంగా ఉంటున్న ప్రజలకు, ఆ ప్రాంతంలో కొనుగోలు చేసిన వారికి ,పట్టాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి తగిన న్యాయం చేయాలని ఇటీవల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రా కమిషనర్ రంగనాథుని కలిశారు. ఈ నేపద్యంలో గురువారం హైడ్రాధికారులు కూకట్ పల్లి నియోజకవర్గం లోని నల్లచెరువు,కాముని చెరువు ,సున్నం చెరువు ప్రాంతంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎవరైతే ప్రజలు స్థానికంగా కొనుక్కున్నవారిని, పట్టాదారులకు తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే టిడిఆర్ విషయంలో వారికి భరోసా ఇచ్చే విధంగా అధికారులతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత మూడు పర్యాయాలు ఎన్నుకున్న కృతజ్ఞతా భావంతో ఎవరికీ కూడా ఇబ్బంది కలగకుండా న్యాయం చేసే విధంగా వారికి



అండగా ఉంటానని, అలాగే చెరువులు అభివృద్ధి విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తే లేదని అందుకే ఎవరికీ నష్టం లేకుండా చెరువులను అభివృద్ధి పరచాలని అధికారులకు తెలపడం జరిగిందని ఆయన అన్నారు.

# కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :**ఎల్లవేళలా కార్మికుల పక్షాన పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని “రిషిక్ ఇంజనీరింగ్ సర్వీస్ శ్రీరామ్ నగర్ సూరారం” ఇండస్ట్రియల్ ఏరియా కంపెనీ లో పవన్ కుమార్ కార్మికుడు ఒక కాంట్రాక్టర్ అవినాష్ దగ్గర గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేస్తూ ఉండేవాడు. కంపెనీ యజమాన్యం పవన్ కుమార్ అనే హెల్పర్ కు గత నెల ఫిబ్రవరి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో విధులకు వెళ్లడం లేదు. ఫిబ్రవరి నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు పవన్ కుమార్ కు రావాల్సిన ఫిబ్రవరి నెల వేతనాన్ని ఇప్పించారు. కార్మికుడు పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి - మాజీ ఎంపీ నామ




**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వరంగల్, ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఘనంగా జరిపేలా అందరూ కృషి చేయాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సభలో బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు పాల్గొని తెలంగాణ ప్రజలకు భవిష్యత్ దిశానిర్దేశం చేసే అవకాశం ఉందని నామ తెలిపారు. కొత్త ఆలోచనలు, ప్రజా సమస్యలపై సమగ్ర పరిష్కార మార్గాలను ఈ సభలో కేసీఆర్ వెల్లడించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఐటీ, పారిశ్రామిక అభివృద్ధి నాడు రాష్ట్రానికి తీసుకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు నూతన తెలంగాణకు నాంది పలికినట్టు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. బస్సులు, ఇతర వాహనాల ద్వారా ప్రజలను తరలించేలా ఏర్పాట్లు ఆయా నియోజకవర్గ ఇంచార్జిల ఆధ్వర్యంలో చురుకుగా కొనసాగుతున్నాయి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోన్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా గత రెండు దశాబ్దాల విజయాలను ప్రజల ముందుంచే ప్రసక్తి ఉందని ఆయన పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు అంతా ఈ సభకు హాజరవ్వాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని ఒక ఉద్యమంగా భావించి, నిండు హృదయంతో ప్రతి కార్యకర్త ఈ సభ విజయానికి తన వంతు భాగస్వామ్యం అందించాలన్నారు. ఇది ఒక సాధారణ సభ కాదు, తెలంగాణ ప్రజల భవిష్యత్ కు దారి చూపించే వేదికగా నిలుస్తుందన్నారు.

# ఎంజీఐటీ-ఎఫ్ఐఈటీల మధ్య అవగాహన ఒప్పందం



**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేట్లోని మహాత్మ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఫ్రాంటి యుర్ ఇన్స్పెకక్షన్ ఇంజనీరింగ్ టెక్నాలజీలు బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమోహన్‌రెడ్డి ఈఒప్పందం వల్ల కళాశాల విద్యార్థులు నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్‌లోని మెలకువలు తెలుసుకుంటారని తద్వారా ఉద్యోగ సముపార్జన సులభతరం చేసుకుంటారని తెలిపారు. ఇటువంటి అవగాహన ఒప్పందాఉల అటు కళాశాలకు, పరిశ్రమలకు మేలు చేకూరుస్తాయన్నారు. ఎఫ్ఐఈటి మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌రాజ్ మాట్లాడుతూ తాను ఈ కళాశాలలో మెటలర్జికల్, మెటీరియల్ ఇంజనీరింగ్ విభాగంలో పట్టభద్రుడినయ్యానని, మళ్లి అదే కళాశాలతో అనుబంధం ఏర్పర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుధాకరెడ్డి తమ కళాశాల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు పలు రంగాలలో రాణిస్తూ, కళాశాల కీర్తిని ఇనుమడింప చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మెట్టలర్జికల్, మెటీరియల్ ఇంజనీరింగ్ విభాగపు అధిపతి డాక్టర్ రామాంజనేయులు, పలువురు బోధన సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపూర్,ఏప్రిల్ 24(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో మాజీ సర్పంచ్ సతీష్ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గుత్త శేఖర్ రెడ్డి, ఎనుముల శేఖర్ రెడ్డి, చిలక రాజు రాజు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఉప్పల లింగస్వామి, మందు గుల బాలకృష్ణ, గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, నారాయణపూర్ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, దోనూరి జైపాల్ రెడ్డి, పగిళ్ల యాదయ్య, సుర్కంటి జనార్ధన్ రెడ్డి, నాతి లక్ష్మణ్

# భూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**మద్దూర్ ప్రతినిధి, ఏప్రిల్ 24 క్రైమ్ మిర్రర్:** భూ భారతి రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి వచ్చే భూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సదస్సులలో వచ్చిన సమస్యలు తహసిల్దార్ స్థాయిలో ఉంటే వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. గురువారం సాయంత్రం రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ మద్దూరు మండలంలోని భీంపూర్, నాగం పల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను సందర్శించి, సదస్సులకు ఎలాంటి భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే సదస్సుల నిర్వహణ కు అధికారుల బృందాలను పెంచాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు గా మద్దూరు ఎంపిక చేయబడిందని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి కావాలని ఆమె అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తులను మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో క్యాటగిరిల వారీగా విభజించాలని తెలిపారు. మద్దూరు మండలంలో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యే వరకు మద్దూరు మండలంలోనే ఉండాలని ఆర్డీఓ రామచంద్రనాయక్ కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేష్ గౌడ్, డీ టీ వాసుదేవ రావు, ఆర్. ఐ. లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో మామిడి పండ్ల మార్కెట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సహజ సిద్ధంగా పండిన మామిడి పండ్ల విక్రయం**

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రైతులు వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం నగరం రోటరీ నగర్ లో గల వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేసుకున్నామని మొదటి రోజున మూడు స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని విస్తృత ప్రచారం కల్పించి రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూడాలని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయిస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులకు వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి




సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యాపారులకు పండ్ల కవర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ స్థానిక కార్పొరేటర్ నీరజ ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

**గండిపేట్(క్రైం మిర్రర్):** గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుమల హిల్స్‌లోని రోడ్ నెంబర్ 1,2,3లో పరిటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ రోడ్డు నెంబర్ 2లో దాదాపు రెండు మూడు సంవత్సరాల క్రితం రోడ్డుని తవ్వి తిరిగి రోడ్డుని నిర్మించలేదన్నారు. ఈ విషయం పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెవళ్లినప్పటికి సమస్య పరిష్కారం కాలేదన్నారు. మెయిన్ రోడ్డు పైన ఎప్పుడు వాన కురిసిన మోకాళ్లలోతూ నీళ్లు నిలబడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. దీనికి ప్రధాన కారణం గోల్డెన్ టెంపుల్ జంక్షన్ నుంచి ఒక వైపు మాత్రమే పెద్ద డ్రైనేజీ లైన్ వేయడం జరిగిందని ఇక రెండవ వైపు పాతకాలం నాటి చిన్న సైజు పైపులు ఉన్న కారణంగా నీరు నిలుస్తుందన్నారు. రోడ్డు నెంబర్ 2 దగ్గర డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలన్నారు. ఎలక్ట్రికల్ స్తంభం ఒక వైపు వంగడం వలన ఎల్టిలైన్ వైర్లు పూర్తిగా కిందకి వేలాడుతున్నాయన్నారు. దీని కారణంగా ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్ వారు స్పందించి లైన్‌ను సరి చేయాలన్నారు. రోడ్డు నెంబర్ 2,3 మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో చెత్తాచెదారం వేస్తున్న కారణంగా తరచు పాములు వస్తున్నాయన్నారు. తిరుమలహిల్స్ కాలనీ మొత్తంగా హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు ప్లాన్ మంజూరు చేసినప్పటికి కాలనీలో రోడ్డు కుదించుకుపోయిందన్నారు. ముఖ్యంగా రోడ్డు నెంబర్ 3లో పూర్తిగా ధ్వంసం అయిపోయిందన్నారు. ఈ రోడ్డు తరచూ డ్రైనేజీ సమస్య కూడా ఉత్పన్నమవుతుందన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి ముందుగా డ్రైనేజీ లైన్ వేసి తదుపరి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. వీధి కుక్కల బెడద ఉందని వీటికి వాక్సినేషన్, పునరుత్పత్తి జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటి నుంచో శునకాలకు షెల్టర్ హోమ్స్ కట్టించాలని కోరుతున్నప్పటికి మున్సిపల్ అధికారులు ఇంత వరకు ఈ దిశగా చర్యలు చేపట్టలేదన్నారు. రోడ్ నెంబర్ 2లో సెక్రటేరియట్ కాలనీని కలుపుతూ వెనుక భాగంలో రోడ్డు నిర్మించవలసి ఉందని దీన్ని ఎవరు పట్టించుకోకపోవడం పలు





అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ రోడ్డు స్థలం అన్యక్రాంతం కాకముందే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. మణికొండ ప్రాంతంలో రోజుకు450 ట్యాంకర్లు తిరుగుతున్నప్పటికి ట్యాంకర్ బుక్ చేసుకున్న వారికి దాదాపు 12%-%14 గంటల సమయం పడుతుందన్నారు. ఇక కొంత మంది నిర్ణిత ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ వాటర్ వర్క్స్ అధికారులు నీటి ట్యాంకర్లను అనుచితంగా ఉపయోగించకుండా చూడాలన్నారు. వీధి దీపాలు తరచు పాడైపోతున్నాయని ఈ కారణంగా రోడ్డు అంధకారంలో మగ్గుతున్నాయన్నారు. ఇంటి పన్ను వసూలు చేయడంపైన ఉన్న శ్రద్ధ ప్రజలకు అవసరాల నిమిత్తం మేలు తలపెట్టాలని మున్సిపల్ అధికారులకు లేదని వీధి శుభ్రతపై అసలు స్పందనే లేదన్నారు. ఈ సమస్యలను అధికారులు వెంటనే చొరవ తీసుకోని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బుద్దోలు బాబు, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్‌యాలాల, సుమనళిని, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల జాబితా వేరిఫికేషన్ వేగవంతం

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఇందిరమ్మ ఇండ్ల జాబితాల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి నివేధిక పై అధికారులకు అందిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ కిస్మత్‌పూర్‌లో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల జాబితాల వెరిఫికేషన్‌ను చేపట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వేరిఫై చేసి అర్హులైన లబ్ధిదారుల జాబితాలను పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఎం.యాదమ్మ, బిల్ కలెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరించి బ్లాక్‌మెయిల్ చే సిన జర్నలిస్టు అరెస్టు



**గండిపేట్(క్రైం మిర్రర్):** బ్లాక్ మెయిల్ చేయడం, బెదిరించడం, భారీగా డబ్బులు డిమాండ్ చేసిన ప్రజావాయిస్ న్యూస్ ఛానల్ రిపోర్టర్‌పై రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన లక్ష్మీకాంత్‌రావును ఈ నెల 15వ తేదీన ప్రజా వాయిస్ న్యూస్ ఛానల్ జర్నలిస్టు శ్యామ్ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని లక్ష్మీకాంత్‌రావు నివాసంలో కలిశాడన్నారు. ఈ సమావేశంలో నిరుపాఅనిల్‌కుమార్ అనే మహిళతో కలిసి గోప్యమైన సమాచారం తన వద్ద ఉందని ఈ సమాచారం బయటకు రావద్దు అంటూ తనకు 5 కోట్ల డబ్బులు అందించాలని డిమాండ్ చేశాడన్నారు. ఇవ్వకపోతే తన భార్యతో పాటు కుటుంబ సభ్యులను కలుస్తానని బెదిరించాడన్నారు. అలాగే ప్రాణహాని చేస్తానని చెప్పాడన్నారు. తాను పారదర్శకమైన జీవితాన్ని గడిపానని, ఎటువంటి చీకటి లావాదేవీలు , విమోచన మొత్తాన్ని చెల్లించనని అతడిని స్పష్టంగా చెప్పానన్నారు. అక్కడ నుంచి వెళ్లిపోవాలని వారించానన్నారు. అనంతరం ఈ నెల 21వ తేదీన తన స్నేహితుడు నరేష్‌నాయుడుకు తప్పుడు, కల్పిన, హానికరమైన కంటెంట్‌తో కూడిన కొన్ని స్క్రీన్‌షాట్ చిత్రాలను పిపించాడన్నారు. వీటిని తనకు చూపించి డబ్బులు ఇవ్వకపోతే నిరూప ఇంటర్వ్యూను సోషల్ మీడియాలో ప్రచరిస్తానని ఆ ఇంటర్వ్యూలోని కంటెంట్ తన ఇమేజ్‌ను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన బెదిరించాడన్నారు. వీరు కావాలనే బ్లాక్‌మెయిల్, నేరపూరిత బెదిరింపు, దోపిడి ఈ నిరంతర చర్యలు నా కుటుబం, నా జీవితం, నా ప్రతిష్ట భద్రత కోసం అపారమైన మానసిక వేదన, ఒత్తిడి, భయాన్ని కలిగి రా జే ం ద్ర న గ ర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.



# ఎంజీఐటీలో వర్క్‌షాప్



**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేటలోని మహాత్మగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సైన్స్, మానవీయ శాస్త్రాల విభాగం స్టార్టప్‌ల కోసం మేధో సంపత్తి హక్కులను, మేధో సంపత్తి నిర్వహణను రక్షించడంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో కీలకమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, పారిశ్రామిక డిజైన్ల పరిణామంపై సీబీఐటీ నుంచి ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సలహాదారుడు ప్రొఫెసర్ ఉమాకాంత్‌చౌదరి పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, ఆవిష్కరణ కేంద్రాలపై ఎక్కువగా దృష్టి పెట్టాలని సూచించారు. పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, పారిశ్రామిక డిజైన్ వంటి మూడు ప్రధాన ఐపీ వర్గాలలో గణనీయమైన పురోగతి సాధిస్తూ, ప్రపంచ ఐపీ ల్యాండ్ స్కేప్‌లో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలవాలని, దాని కోసం విద్యార్థులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కె.సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్.

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. గండిపేట్ మండలం ఖానాపూర్ రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలు పాల్గొన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే భూభారతి చట్టం లక్ష్యంగా తయారు చేశారని తెలిపారు. రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం తీసుకువచ్చారన్నారు. భూ భారతితో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. భూ భారతితో రైతుల భూములకు పటిష్టమైన రక్షణ కలుగుతుందన్నారు. ప్రతి రైతు భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి నూతన ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట్ రెడ్డి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు కుమార్ గౌడ్, గండయ్య, మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, నరసింహ,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు ప్రభుత్వం,,,

- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు,,,,!
- చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది,,,,!
- కొందుర్గులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,,,

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-(ఏప్రిల్ 25):**కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. రైతుకు క్వింటాలుకు 2,320 రూపాయలతో గిట్టుబాటు ధరతో పాటు, ప్రభుత్వం అదనంగా 500 రూపాయలు బోనస్ ను ఇస్తుందన్నారు. రైతు కష్టానికి ప్రభుత్వం ప్రతిఫలం అందజేస్తున్నధని, రైతులు బయట మార్కెట్లో దళారులను నమ్మి మోసపోవద్దని, వరి ని బయట మార్కెట్లో అమ్ముకోవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సకాలంలో డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని పేదల కోసం రేషన్ షాపుల్లో సన్నబియ్యంగా అందజేస్తున్న గొప్ప ఆలోచన రేవంత్ రెడ్డిది అన్నారు. అనంతరం కొందుర్గు లో



నూతనంగా నిర్మించబోయే మార్కెట్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కొందుర్గ్ ప్రాధమిక సహకార సంఘము చైర్మన్ దామోదర్ రెడ్డి, రామయ్య గౌడ్, జితేందర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, ఇబ్రహీం, కావాలి యాదయ్య, చంద్ర శేఖర్, మహబూబ్ రాజు, మల్లేశ్ గౌడ్, ఆంజనేయులుతదితరులు పాల్గొన్నారు..

# రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డిని సందర్శించిన బిహార్ గ్రామాల పంచాయతీ అధ్యక్షులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్‌లో గురువారం బీహార్ ముఖియాలకు శిక్షణ, ఎక్స్‌పోజర్ విజిట్ ప్రారంభంతో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పంచాయతీ రాజ్ సంస్థలను స్థానిక స్వపరిపాలనకు స్తంభాలుగా రూపొందించిన 1992 నాటి 73వ రాజ్యాంగ సరవణ చట్టం చారిత్రాత్మక అమలును గుర్తు చేస్తూ, నేషనల్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్‌లో బీహార్ నుంచి 137 ముఖియాలకు(గ్రామ పంచాయతీ అధ్యక్షులు) మూడు రోజుల శిక్షణ, ఎక్స్‌పోజర్ విజిత్‌ను ప్రారంభించారు. 2010 నుంచి ఏటా జరుపుకునే ఈ ముఖ్యమైన రోజు భారతదేశం అంతటా అట్టడుగు ప్రజాస్వామ్యం, సామాజిక సమనత్వం, స్థిరమైన అభివృద్ధిని నడిపించే మూడు మిఆలియన్లకు పైగా ఎన్నికైన ప్రతినిధుల సాధికారతను జరుపుకుంటుంది వీరిలో దాదాపు సగం మంది మహిళలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డిపిఆర్ డైరెక్టర్



జనరల్ డాక్టర్ జి. నరేంద్రకుమార్, డాక్టర్ అంజన్‌కుమార్ భంజా, డాక్టర్ ఆర్.చిన్నదురై, డాక్టర్ ఆర్.అరుణజయమణి, డాక్టర్ కె.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్. రైతుల కు బోరు వేయించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలంలో ని తిరుమలాపూర్ పిడి గ్రామానికీ ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్ కుమార్. రైతు పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ లో బోర్‌వెల్ ఏర్పాటు చేయడనికి బోర్‌వెల్ మెషిన్ పంపడం జరిగింది.సంఘం అధ్యక్షులు గాదె హన్మండ్లు,డైరెక్టర్లు, గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్త%శీ% చెస్తు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బోర్‌వెల్ వేయడం లో తోడ్పడ్డ గొల్లపల్లి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ,నిశాంత్ రెడ్డి స్థానిక నాయకులు ఎన్.రాజ్‌కుమార్, ఒల్లాల తిరుపతి,ఓగులపురం లచ్చయ్య,షేక్ గంగామియా. వీరికి సంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు.